(The House adjourned at 11.07 AM to meet again at 2 P.M)

2.00 మ. (THE HOUSE RE-ASSEMBLED AT 2.05 P.M. HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Item No.III

**V. STATUTORY RESOLUTION**

I am in receipt of one Statutory Resolution given notice of by Dr C. Laxma Reddy, Minister for Medical and Health, the copy of which has been circulated. It is deemed to have been moved.

DR C. LAXMA REDDY, MINISTER FOR MEDICAL AND HEALTH: Chairman Sir, I beg to move:

"This House unanimously resolves to adopt Clinical Establishments (Registration and Regulation) Act, 2010 (Central Act No. 23 of 20910) to the State of Telangana."

(PAUSE)

MR. CHAIRMAN: Resolution moved. The question is:

"That this resolution to adopt Clinical Establishments (Registration and Regulation) Act, 2010 (Central Act No. 23 of 20910) to the State of Telangana" be adopted.

(PAUSE)

The Motion was carried and the House unanimously adopted the Resolution.

MR. CHAIRMAN: Now the House is adjourned for lunch-break.

(The House then adjourned at 2.07 p.m. for lunch-break)

3.00 మ. (THE HOUSE RE-ASSEMBLED AT 3.09 P.M. AFTER LUNCH BREAK)

(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: I am to announce to the House that I have received following message from the Hon'ble Speaker, Telangana Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 27th March, 2017:

1. The Telangana Appropriation (No.1) Bill, 2017 (L.A. Bill No.4 of 2017).

2. The Telangana Appropriation (No.2) Bill, 2017 (L.A. Bill No.5 of 2017)."

The above Bills will be taken-up now.

I now request, the Hon'ble Minister for Finance to move the motion for taking into consideration of the above Bills.

**L.A.BILL NO. 4 OF 2017**

SRI EATALA RAJENDER: Chairman Sir, I beg to move that:

"That the Telangana Appropriation (No.1) Bill, 2017 (L.A. Bill No.4 of 2017)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved.

**L.A.BILL NO. 5 OF 2017**

SRI EATALA RAJENDER: Chairman Sir, I beg to move that:

"That the Telangana Appropriation (No.2) Bill, 2017 (L.A. Bill No. 5 of 2017)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved.

(Then both the Bills were mooted for discussion)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: థ్యాంక్యూ ఛైర్మన్ సాబ్. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఫైనాన్స్ మినిస్టర్ ప్రవేశపెట్టిన అప్రాప్రియేషన్ బిల్లుల మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన వారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత వరుసగా ఇది నాలుగో అప్రాప్రియేషన్ బిల్లు. నాలుగోసారి కూడా ఫైనాన్స్ మినిస్టర్, పెద్దలు ఈటల రాజేందర్ గారు ప్రవేశపెట్టారు. గతం నుంచి కూడా మేము ఇదే సభలో, ఇదే మైకు నుంచి చెబుతూ వస్తున్నాం. 2014-15లో వారు లక్ష కోట్ల రూపాయల బడ్జెటు పెట్టినపుడు మేము దాని మీద డౌట్ ఎక్స్‌ప్రెస్ చేశాం. ఇది వాస్తవానికి దూరంగా ఉంది, ఈ బిల్లులో లక్షకోట్ల రూపాయలు చూపిస్తున్నారు, మనకు ఇంత రెవెన్యూ రాదు, సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చే ట్యాక్సెస్ కలిపినా ఇంత రాదని మేము చెప్పాం. లేదు లేదు, మనది కొత్త రాష్ట్రం, మేము చేస్తామన్నారు. తప్పేమీ లేదు, చేయండని అందరమూ అప్రిషియేట్ చేశాం. మాకున్న అనుభవంతో చెప్పాం, వారు వినలేదు. మొదటి సంవత్సరం బడ్జెట్‌లో చెప్పినట్లుగా ఖర్చు రీచ్ కాలేకపోయారు. చివరికి

మేము చెప్పినట్లుగా రూ.62వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే 62శాతం ఖర్చయింది, మిగతాది కాలేదు. ఆ తర్వాత సంవత్సరంలో రూ.1.15లక్షల కోట్ల బడ్జెట్ పెట్టినపుడు కూడా మేము అన్నాం. పోయిన సంవత్సరం టార్గెట్ రీచ్ కాలేకపోయారు కదా, ఎందుకు ఇంత పెట్టారని అడిగాం. అప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు ఏమన్నారంటే – అది పది నెలల బడ్జెట్ కాబట్టి వాస్తవంగా అంత ఖర్చు కాలేదు, కానీ ఈ సంవత్సరం పకడ్బందీగా చేస్తున్నాం, అప్పుడు అధికారులు కూడా లేరు. ఈసారి అధికారులున్నారు, పూర్తి స్థాయిలో ఖర్చు చేస్తామన్నారు. రూ.1,15,689 కోట్ల బడ్జెటు పెట్టి, చివరికి రూ.93వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగారు. మొత్తం బడ్జెటులో 70శాతం మించి ఖర్చు చేయలేదు. 2016-17 సంవత్సరానికి వస్తే – రూ.1,30,415కోట్లు బడ్జెటులో పెట్టారు. అప్పుడు కూడా మేము చెప్పాం. కాదు, కాదు, ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో మేము ఖర్చు చేస్తామన్నారు. తర్వాత ఏమంటున్నారంటే, డీమానిటైజేషన్ ప్రభావం వల్ల ఖర్చు చేయలేకపోయాం, తగ్గిందని చెబుతున్నారు. రూ.1.12లక్షల కోట్లు ఖర్చు చేస్తామని వారు అంచనా వేస్తున్నారు కానీ అది రూ.1.05 లక్షల కోట్లకు మించదని మాకున్న అంచనా. మళ్లీ ఈ సంవత్సరం అదే తప్పు చేస్తున్నారు. ఒకసారి చెబితే ప్రజలు నమ్ముతారు, కానీ కంటిన్యూగా మొదటి, రెండు, మూడు సంవత్సరాల నుంచి ఆవిధంగా చెప్పుకుంటూ వస్తుంటే ప్రజలు నమ్మరు.

ఈ సంవత్సరం బడ్జెటులో రూ.1,49,646కోట్లు పెట్టారు, అంటే దాదాపు రూ.1.50లక్షల కోట్లతో ముందుకు పోవాలని, ఆ పద్దులను ఆమోదించాలని మాముందు పెట్టారు. ఒకసారి చరిత్ర చూస్తే, 2013-14 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫైనాన్స్ మినిస్టర్ ఆనం రామనారాయణరెడ్డి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.1,15,179కోట్లు. కానీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత, రెండు రాష్ట్రాలలో ఈ రెండున్నర సంవత్సరాలలో అల్లాఉద్దీన్ అద్భుత దీపం ఏదైనా ఉందేమో తెలియదు కానీ రెండు రాష్ట్రాల బడ్జెటు మొత్తం రూ.3లక్షల కోట్లు అయింది, అంటే పంద రెట్లు పెరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో బడ్జెటు రూ.1.15లక్షల కోట్లుంటే, రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అక్కడ ఆంధ్రప్రదేశ్‌లో రూ.1.50లక్షల కోట్లు, ఇక్కడ రూ.1,49,646 కోట్ల బడ్జెటు పెట్టారు. ఇంత పెద్దమొత్తంలో బడ్జెట్లు పెట్టారంటే సడెన్‌గా ఈ రెండు రాష్ట్రాలలో గోల్డ్ మైనింగ్ యాక్టివిటీ ఏదైనా జరిగిందా?

کوئی ہیرے جواہرات کے کان نکل گئے، کیا ہو گیا کہ اچانک دونوں تلنگانہ ریاستوں کے اندر، کہ 115% budget بڑھ گیا ہے۔

ఇలాంటి బడ్జెట్ పెట్టడానికి దోహదపడిన అంశాలేమిటి? స్టాంపు డ్యూటీ తగ్గిపోయిందన్నారు. ఎక్సైజ్‌లో తప్ప ఎక్కడా ఆదాయం పెరగలేదన్నారు. ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. ఏ రోడ్డు మీద చూసిన బార్ షాపులున్నాయి. యస్, ఎక్సైజ్‌లో ఆదాయం పెరిగిందని ప్రభుత్వమే చెబుతోంది. మిగతా ట్యాక్సులు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్స్, భూముల విక్రయాలు తదితర వాటిల్లో రెవెన్యూ రాలేదు. ఇలాంటి టైములో రూ.1,49,646 కోట్ల బడ్జెట్ పెట్టి, ఖర్చు విషయంలో రీచ్ అవుతామంటే .. ఇదంతా అల్లాఉద్దీన్ అద్భుత దీపంలా కనబడుతోంది.

వారు ప్రవేశపెట్టిన బడ్జెటు మీద మాకు డౌట్ ఉంది. వ్యవసాయం విషయానికి వస్తే, తమకు తెలియంది కాదు, మనమందరమూ వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లమే. మన రాష్ట్రం పారిశ్రామిక రాష్ట్రం కాదు, వ్యవసాయక రాష్ట్రం. మన రాష్ట్రంలో ఉన్న 67శాతం ప్రజల వృత్తి వ్యవసాయం. అంటే మన రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రమని చెప్పవచ్చు. గత మూడు సంవత్సరాల నుంచి చూస్తే – వర్షాలు లేనందు వల్ల, పండిన పంటలకు గిట్టుబాటు ధర లేనందు వల్ల, ఇతరత్రా సమస్యల వల్ల కంటిన్యూగా రైతులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఆ గవర్నమెంటు, ఈ గవర్నమెంటు అని అనడం లేదు, అన్ని ప్రభుత్వాల హయాములలో రైతులు కష్టపడుతూనే ఉన్నారు. ఇప్పుడు నేను ఉపన్యాసం ఇవ్వకుండా డైరెక్టుగా కొన్ని పాయింట్స్ మాత్రమే ప్రస్తావిస్తాను.

రైతులకు సంబంధించి లక్ష రూపాయల వరకున్న రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు. నాలుగు విడతలలో రూ.17వేల కోట్లు మాఫీ చేస్తామన్నారు. ఇంత వరకు రూ.12500కోట్లు మాఫీ చేశారు, ఇంకొక రూ.4వేల కోట్లు ఈ బడ్జెటులో పెట్టారు. సరే, ఈ రూ.4వేల కోట్లను వారు ఇచ్చేస్తారు. గత మూడు సంవత్సరాల నుంచి గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆర్థికశాఖామంత్రిగారు, వ్యవసాయ శాఖామంత్రిగారు చెప్పుకుంటూ వచ్చారు. ఈ లక్ష రూపాయలకు సంబంధించిన ఇంట్రెస్ట్ అమౌంటు ఏదైతే ఉందో, దానికి సంబంధించి రైతులు ఒక్క రూపాయి కూడా కట్టనవసరం లేదు, మేమే ఆ ఇంట్రెస్ట్ అమౌంటును కడతామని చెప్పారు. సంతోషం, కానీ బడ్జెటులో ఆవిషయమై ఎక్కడా కూడా ఇండికేషన్ చూపించలేదు. దయచేసి ఈ చర్చకి రిప్లై ఇచ్చే సమయంలోనైనా చెప్పమనండి. నాలుగు సంవత్సరాల నుంచి డిలే చేసినందుకు మొత్తం ఎంత ఇంట్రెస్ట్ అవుతుంది, ఎన్ని వేల కోట్లు ఉంటుంది, ఏ రూపంలో రైతులకు చెల్లిస్తారనే వార్త ఈ సభ ద్వారా రైతులకు పోవాలని మనవి చేస్తున్నాను.

విద్యుత్ విషయానికి వస్తే – సెంట్రల్ డిస్కం, నార్తర్న్ డిస్కం .. ఈ రెండు కూడా రూ.10వేల కోట్ల వరకు అప్పుల్లో ఉన్నాయి. వాళ్లు టీయస్ఇఆర్సికి కూడా సబ్మిట్ చేశారు. రైతులకు సంబంధించి క్రాస్ సబ్సిడీ క్రింద రూ.4వేల కోట్లు పెట్టారు. రూ.6వేల కోట్లు ఈ సంవత్సరానికి వచ్చింది, చూస్తుండగానే వచ్చే సంవత్సరం కూడా కలిసిపోతుంది, దానికి మరొక రూ.6వేల కోట్లు, అంటే మొత్తం రూ.12వేల కోట్లు అవుతుంది, ఆమేరకు క్రాస్ సబ్సిడీని పెంచి ఇస్తారా? వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్ సమయం ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు పెరిగింది కాబట్టి క్రాస్ సబ్సిడీ పెరుగుతుంది. ఆ క్రాస్ సబ్సిడీ గురించి బడ్జెటులో ఏమీ చెప్పలేదు, కనీసం అప్రాప్రియేషన్ బిల్లుకు రిప్లై ఇచ్చేటపుడైనా చెప్పాలని కోరుతున్నాను. రూ.4వేల కోట్లు ఇప్పుడు ఇస్తున్నారు, మరి రూ.6వేల కోట్లను గవర్నమెంటు చెల్లిస్తుందా? 'ఉదయ్' స్కీము వచ్చిన తర్వాత స్టేట్ గవర్నమెంటే అప్పులు తెచ్చుకోవాలి. బాండ్స్ రెయిజ్ చేసుకోమని చెప్పారు. బాండ్స్ రెయిజ్ చేసి ఇవ్వగలుగుతారా? రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందా, లేకపోతే గృహావసరాల వినియోగంలో ప్రజల మీద అదనపు భారం వేసి వసూలు చేస్తారా, పారిశ్రామికవేత్తల నుంచి వసూలు చేస్తారా? దయచేసి రూ.6వేల కోట్లకి సంబంధించి క్లారిటీ ఇవ్వవలసిన అవసరం ఉందని ఫైనాన్స్ మినిస్టర్ గారికి తెలియజేస్తున్నాను.

**3.20 ప.** ఇప్పుడు అందజేసే 9గంటల ఉచిత విద్యుత్తే కాకుండా రాబోయే రోజుల్లో రైతులకి 24గంటలు విద్యుత్తు అందజేస్తామని, వాటికి మీటర్లు ఫిట్ చేయబోతున్నామని చెబుతున్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదట్లోనే అప్పుడున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు మరియు నేను విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నాను. అప్పుడు అధికారంలోకి వచ్చిన మొదటిరోజే రైతులకి 7గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని, రూ.1200కోట్ల సర్ఛార్జ్ మాఫీ చేయడం జరిగింది. అలా ఉచిత విద్యుత్ సరఫరా అని చెబుతున్నప్పుడు రైతులకి అందించే విద్యుత్కి మీటర్లు ఎందుకు ఫిట్ చేస్తున్నారో తెలపాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి ఈ మీటర్ల ఆలోచన ఎందుకు వచ్చిందని అడుగుతున్నాను. ఒకవేళ మీటర్లు బిగిస్తే, ప్రభుత్వం ఏ ఉద్దేశంతో బిగిస్తుందో తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

విద్యుత్ రంగం :

ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభలో మాట్లాడుతున్న విషయాన్ని గమనించడం జరిగింది. రూ.12వేల కోట్లతో అదనపు విద్యుత్తును కొనుగోలు చేసి రాష్ట్రంలో నిరంతర విద్యుత్ని సరఫరా చేశామని చెప్పారు. సంతోషం, ఎవరూ కూడా కాదనలేరు. కానీ, ఆ విద్యుత్తుని అప్పులు చేసి కొనుగోలు చేశాం. ఆ అప్పులు తీర్చేది ఎలా? ఆ అప్పులు ఎలా తీరుస్తామనేది చెప్పకుండా ఇదంతా మేమే చేశాం, కాంగ్రెస్ పార్టీ వారు కాదని అన్నారు. 33కెవి అని, 132కెవి అని, 400కెవి అని చెప్పారు. కానీ, అసలుది చెప్పలేదు. భూపాల్పల్లిలో 2007లో 600మెగావాట్ల యూనిట్లకి మేమే శంఖుస్థాపన చేశాం. 2010లో 1200మెగావాట్లకి జైపూర్లో మేమే శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ రెండింటిలో గత సంవత్సరమే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమయింది. కానీ, ప్రభుత్వం ఫౌండేషన్ వేసినటువంటి భద్రాద్రి, యాదాద్రి ఇంతవరకు పూర్తి కాలేదు. జెన్కో ద్వారా థర్మల్ విద్యుత్తు ఒక్క మెగావాట్ కూడా పెరగలేదు. మేము తప్పులు చేసినవి చెప్పండి, కానీ మేము చేసిన మంచి పనులు కూడా చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకువచ్చి గత ప్రభుత్వం మంచి పని చేసిందని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు.

నీతి ఆయోగ్ వచ్చిన తరువాత ప్లాన్, నాన్–ప్లాన్ తీసివేశారు కాబట్టి, బిల్లులో మార్పులు తీసుకువచ్చి అందులో ఇంకా కొన్ని మెరుగైన చట్టాలు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశామని మమ్మల్ని అప్రిషియేట్ చేశారు. అందుకు మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం చేసిన మంచి పనులకి నేను గానీ, మా గౌరవ సభ్యులు గానీ మా పార్టీ తరఫున ఎప్పుడూ అప్రిషియేట్ చేస్తూనే ఉంటాము. మంచి పనులు చేసినప్పుడు, మంచి పనులు చేశారని చెప్పేందుకు నూతన తెలంగాణలో ప్రభుత్వం ఒక మంచి సంప్రదాయం తీసుకురావాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. ఎప్పుడూ ఏమీ చేయలేదని క్రిటిసైజ్ చేయడం మంచిది కాదు.

మేము విద్యుత్ కొరకు ఏమి చేయాలో చేశాం, ఇప్పుడు విద్యుత్తు వస్తుంది. మేము చేసింది చెప్పడం లేదు. వారే చేశారని చెబుతున్నారు. పబ్లిక్ చూస్తున్నారు, అల్టిమేట్గా 2019లో పబ్లిక్ దీనికి సమాధానం ఇస్తారని తెలియజేస్తున్నాను.

వ్యవసాయ రంగం :

వ్యవసాయ రంగంలో గ్రోత్ రేటు చాలా పడిపోతోంది. గత బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 16.21 శాతంగా నిధులు కేటాయిస్తే, ఈ సంవత్సరం 15.49శాతంగా నిధులు కేటాయించడం జరిగింది. 67శాతంగా ఉన్నటువంటి రైతులకి బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయిస్తారని అనుకుంటే, ఇంకా దానిని ప్రభుత్వం తగ్గిస్తుంది.

డబుల్ బెడ్‌రూం :

డబుల్ బెడ్‌రూంల నిర్మాణానికి రూ.17,000కోట్లు అవసరం ఉంటుంది. ఆ నిధుల విషయంలో కూడా బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదు. కనీసం హడ్కోద్వారా గానీ, కేంద్ర ప్రభుత్వం ద్వారా గానీ నిధులు సేకరిస్తామని కనీసం అప్రాప్రియేషన్‌లోనైనా తెలియజేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం అప్పులు తెచ్చినా ఏ బ్యాంకునుండి, ఎక్కడినుండి తీసుకువస్తున్నారనే సోర్స్ చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే, ప్రజలకు అన్ని విషయాలు తెలియాలి. మాకు ఇల్లు రాబోతోంది, అందుకు తెలంగాణ ప్రభుత్వం ఇంత అప్పు చేయబోతున్నదని, దానికి హడ్కో ద్వారా ఇంత రుణం తీసుకువస్తారట, కేంద్ర ప్రభుత్వం నుండి ఇంత రుణం తీసుకువస్తారట అనే విషయాలు ప్రజలకు తెలియాలి.

విద్యా రంగం :

అధ్యక్షా, కెజి టు పిజి అని పెట్టింది ప్రభుత్వం. కానీ, ఇప్పుడు కెజి టు పిజి అని మాట్లాడవద్దని ప్రభుత్వం అంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, కెజి టు పిజి పది సంవత్సరాలు కొనసాగేది, ఈరోజు ఒక్క దినంలోనే అయ్యేది కాదని అంటున్న విషయం ఇంతకుముందే టి.వి.ల్లో గమనించడం జరిగింది. విశ్వ విద్యాలయాల సంగతి, ప్రైమరీ విద్య గురించి ఏమిటని అడుగుతున్నాను. అధ్యక్షా, గతంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ National Average 74% ఉంటే, మనం ఇంకా 66శాతంలోనే ఉన్నామని అన్నారు. అందుకు ఆ పర్సంటేజీ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు ఏమి తీసుకుంటుందో తెలియజేయాలని కోరుతున్నాను. గతంలో విద్యా రంగానికి కేటాయించిన నిధుల శాతానికంటే, ఇప్పుడు ఇంకా నిధుల శాతాన్ని పెంచాలని కోరుతున్నాను.

నూతన యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం అని పేరు పెట్టారు. కానీ, విశ్వ విద్యాలయం పేరుమీద ఎవరినీ అపాయింట్‌మెంట్ చేయలేదు, కేవలం పేరు మాత్రమే ఉంది. నేను మొన్న తెలంగాణ విశ్వ విద్యాలయానికి వెళితే అక్కడ స్టాఫ్ 45 శాతం మాత్రమే ఉన్నారని, ఇంకా 55శాతం స్టాఫ్ ఖాళీలున్నాయని అన్నారు. కాబట్టి ఈ ఉన్నత విద్యను కూడా బాగు చేయాలని కోరుతున్నాను.

వైద్య రంగం :

వైద్య రంగాన్ని చూస్తే అందరికీ తెలిసిన విషయమే, నీలోఫర్ ఆసుపత్రిలో గానీ, ఉస్మానియా ఆసుపత్రిలో గానీ, గాంధీ ఆసుపత్రిలో గానీ అలాగే మిగతా రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రి చూసుకున్నా ఏ పరిస్థితుల్లో ఉన్నాయనేది మరీ, మరీ చెప్పకుండా ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలియజేస్తున్నాను. వైద్య రంగం అంతా కూడా నెగ్లెక్ట్ అంశం అయిపోయింది. తెలంగాణలో విద్యా, వైద్య రంగాలు నెగ్లెక్ట్ చేయబడుతున్నాయని నేను కాదు, కాగ్ రిపోర్ట్ తెలియజేస్తుంది. రాబోయే రోజుల్లో తెలంగాణలో 24 జిల్లాలు ఏర్పాటు చేసి ఒక్కొక్క జిల్లాకి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తామని ప్రభుతం అధికారంలోకి రాకముందు వారి మ్యానిఫెస్టోలో పెట్టింది. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ దాదాపు మూడు సంవత్సరాలు అవుతోంది. కానీ, ఒక్క సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా నిర్మించలేకపోయింది. ప్రతి మండల కేంద్రానికి 30పడకల ఆసుపత్రి, ప్రతి నియోజకవర్గకేంద్రానికి 100పడకల ఆసుపత్రి, పి.ఎం.పి., ఆర్.ఎం.పి. డాక్టర్లకి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కానీ, ఎక్కడా కూడా ఏ ఆసుపత్రి నిర్మించలేదు.

అలాగే Most Backward Classesకి బడ్జెట్‌లో రూ.1000కోట్లు కేటాయించారు. కానీ, అందులో ఏ, ఏ కులాలు వస్తాయనేది వివరంగా తెలియజేయలేదు. రజకులను తీసుకుంటామని అన్నారు. కానీ, సాగర్ ఫెడరేషన్, నాయి బ్రాహ్మణులు, విశ్వ బ్రాహ్మణులు, మత్స్య కారులు, వడ్డెర ఫెడరేషన్, కుమ్మరి, శాలివాహన ఫెడరేషన్, బట్రాజు ఫెడరేషన్, కృష్ణబలిజ ఫెడరేషన్, వాల్మీకి బోయ ఫెడరేషన్, కల్లు గీత కార్మికుల ఫెడరేషన్ ఈ 12 ఫెడరేషన్స్ రాష్ట్రంలో ఎప్పటినుండో ఉన్నాయి. ఈ ఫెడరేషన్స్ వారంతా కూడా మేము ఎందులోకి వస్తామో తెలియజేయాలని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు కేటాయించిన రూ.1000కోట్లు ప్రభుత్వం అత్యంత వెనుకబడిన కులాలను నేటినైతే గుర్తిస్తుందో వాటికి ఇస్తుంది. కానీ, ఇదివరకే ఉన్నటువంటి ఈ 12 ఫెడరేషన్స్‌కి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు ఉంటే దయచేసి తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎస్సీ/ఎస్టీ అభివృద్ధి నిధులు కేటాయించారు. ఇందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. క్యారీ ఫార్వర్డ్ అనేది అప్పుడు పెట్టిన బిల్లులో లేదు. కానీ, దానికి ఛైర్మన్ అప్పుడూ ముఖ్యమంత్రే, ఇప్పుడూ ముఖ్యమంత్రి గారే. కానీ, ఈ గడిచిన రెండున్నర సంవత్సరాల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ ఎస్సీ/ఎస్టీ అభివృద్ధి నిధులపై ఎప్పుడైనా రెవ్యూ చేసి ఉంటే అధికారులకి గానీ, ఇంప్లిమెంటేషన్ బాడీకి గానీ, ప్లానింగ్ వారికి గానీ, ఆర్థిక శాఖకి గానీ భయం ఉంటుండేది. ఆ భయమే లేదు, ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారు రెవ్యూనే చేయలేదు. కాబట్టి, గత రెండు, మూడు

సంవత్సరాల్లో ఎస్సీ/ఎస్టీలకు చాలా అన్యాయం జరిగింది. కానీ, ఈసారైనా వారికి అన్యాయం జరగవద్దని ప్రభుత్వం చట్టాలు తెస్తుంది. వాటిని సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా): అధ్యక్షా, ఒక ఎల్.ఓ.పి.గా బడ్జెట్‌లో మాట్లాడిందే, మళ్లీ, మళ్లీ మాట్లాడితే.................

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో అదే ఉంటుంది. మాట్లాడిందే మాట్లాడాలి. ఇంకా వేరేది లేదు. బి.సి.ల బడ్జెట్‌ని కూడా 100శాతం ఖర్చు చేయాలి. క్యారీ ఫార్వర్డ్ ఉంటేనే చేస్తాం, చట్టం ఉంటేనే చేస్తాం, లేకపోతే ఖర్చు చేయం అంటే కాదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మైనారిటీ రంగం :

మైనారిటీల బడ్జెట్‌ని చూసుకుంటే, ఎస్సీ, ఎస్టీ, బి.సి.ల కంటే మైనారిటీలకి బడ్జెట్‌లో చాలా తక్కువ నిధులు కేటాయించారు. కర్ణాటకలోని రోషన్ బేగ్ అనే ఒక మంత్రి గారి కొడుకు పెళ్లికి మొన్న కర్ణాటకకి వెళ్లాను. అక్కడ కర్ణాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడుతున్నప్పుడు షబ్బీర్ జీ మీ దగ్గర మైనారిటీలకు బడ్జెట్ ఎంత కేటాయించారని అడిగారు. అందుకు నేను మా దగ్గర రూ.1249కోట్లు కేటాయించారని, రెండు రాష్ట్రాల్లో చూసుకుంటే దగ్గర, దగ్గరగా రూ.2,000కోట్ల వరకు ఉంటుందని, మంచి బడ్జెట్ పెట్టారని చెప్పాను. కానీ, తాను మాట్లాడుతూ అక్కడ రూ.2300కోట్లు కేటాయించారని చెప్పారు. బాగుందని వారికి ధన్యవాదాలు తెలియజేశాను. మనమేమో సంక్షేమ రంగాలకి కేటాయిస్తున్న బడ్జెట్ దేశంలో ఎక్కడా లేదని చెప్పుకుంటున్నాము.

(అంతరాయం)

[illegible] 1249 crores [illegible] 2,300 crores [illegible]

1800 [illegible] 2,300 crores [illegible]

[illegible] 12,000 [illegible]

60,000 [illegible]

కాబట్టి, మేము నెం.1, మేం నెంబర్ 1 అని ప్రతిదాంట్లో చెబుతున్నారు.

(అంతరాయం)

పరిశ్రమల స్థాపన విషయానికి వస్తే, 2015లో మొదటి స్థానంలో గుజరాత్ రాష్ట్రం ఉంది. తరువాత మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ తరువాత ఆరవ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉంది. మన రాష్ట్రానికి రూ.10,000కోట్లు వస్తే, గుజరాత్‌కి రూ.64,000కోట్లు, మహారాష్ట్రకి రూ.33,000కోట్ల ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చాయి. అలాగే 2016వ సంవత్సరానికి వస్తే, మొదటి స్థానం కర్ణాటకకు వచ్చింది. గుజరాత్ రెండవ స్థానానికి, మహారాష్ట్ర మూడవ స్థానం, ఆంధ్రప్రదేశ్ నాలుగవ స్థానం, ఒడిస్సా ఐదవ స్థానం, తెలంగాణ రూ.22వేల కోట్లతో 6వ స్థానంలో ఉంది. ఇన్వెస్ట్‌మెంట్‌లో నిధులు పెరిగాయి. కానీ, ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మనం 6వ స్థానంలోనే ఉన్నాము.

అలాగే ఐ.టి. ఎగుమతుల విషయంలో మనం మొదటి స్థానంలో ఉన్నామని అంటున్నాము, కానీ మొదటి స్థానంలో లేము. ఐ.టి. ఎగుమతిలో కర్ణాటక రూ.2,20,000కోట్లతో మొదటి స్థానంలో ఉంది. లక్ష కోట్లతో మహారాష్ట్ర రెండవ స్థానంలో ఉంది. రూ.95,000కోట్లతో తమిళనాడు మూడవ స్థానంలో ఉంది. రూ.75,000కోట్లతో ఆంధ్రప్రదేశ్ నాలుగవ స్థానంలో ఉంది.

నిరుద్యోగుల అంశం :

అధ్యక్షా, నేను ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో ఒక ట్రైబల్ ప్రాంతానికి వెళ్లి ఒక పెద్దమ్మ ప్రక్కకు కూర్చొని అమ్మ నీకు ఓటు హక్కు వచ్చినప్పటి నుండి కాంగ్రెస్‌కే వేస్తున్నావు కదా. ఇప్పుడు కూడా కాంగ్రెస్‌కే వేయాలని అంటే, బిడ్డా ఈసారి కష్టమున్నది అని అన్నది. ఎందుకమ్మా అని అడిగాను, ఇగో నా మనవడు హైదరాబాద్ నుండి ఫోన్ చేశాడు, మొన్న వచ్చి వెళ్లాడు, వచ్చినప్పుడు ఈసారి కారు గుర్తుకు ఓటు వేయాలి, చేయికి వేయవద్దని చెప్పాడు అని అన్నది. ఎందుకురా మనవడా అని అడిగితే మనం ఎంత చదువుకున్నా కొలువులన్నీ ఆంధ్రా వారే పొందుతున్నారు, మనకు ఇవ్వడం లేదు, తెలంగాణ వస్తేనే మనకు కొలువులు వస్తాయట అని అన్నాడని తెలిపింది. కాబట్టి, నేను చెప్పేది ఏమిటంటే, తెలంగాణ వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ పిల్లలు చాలా ఆశతో ఉన్నారు. ఈ సంవత్సరం నిరుద్యోగులు ఉద్యోగం కొరకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్‌లో 8,71,027మంది నమోదు చేసుకున్నారు. ఆదిలాబాద్‌లో 96వేలు, హైదరాబాద్‌లో 1.52లక్షలు, కరీంనగర్‌లో 1.90లక్షలు, ఖమ్మంలో 1.50లక్షలు నమోదు చేసుకున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, యువకుల వల్లనే టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఏర్పడింది. ఆ యువకుల ఫిగర్స్ కూడా వినేందుకు తయారులేరంటే, ఇది చాలా సిగ్గుచేటుగా ఉన్నది.

3.40 ని. తెలంగాణ రావడానికి ఆ యువకులు కిరోసిన్‌తో కాల్చుకొని, జై తెలంగాణ అని చెప్పి, బలిదానాలిచ్చిన అమరవీరులు అధ్యక్షా. ఆ యువకుల గురించి నేను ఫిగర్స్ చెబుతుంటే, వారు వినడం లేదు.

آنکھ سے تھوڑا نظر آ رہا تھا۔ اب تم لوگوں نے پورا اندھا بنا دیا، blind کر دیا۔ آپ لوگوں نے پورے کسانوں کو برباد کر دیا تو اسی لئے نظام شوگر فیکٹری بند ہو گئی۔ اس کے ساتھ سریال گوردوی، سر پور کاغذ نگر کی چلتی ہوئی فیکٹری بند ہو گئی۔ یہاں پر ہمارے ہوم منسٹر صاحب ہو رہے ہیں یا rest میں ہیں، ہمارے ہوم منسٹر صاحب تو کئی سالوں تک وہاں کے ٹریڈ یونین لیڈر رہے۔ میں ان سے بھی گزارش کرتا ہوں کہ حکومت پر pressure ڈال کر وہاں کے ملازمین کو بچاؤ۔ ہوم منسٹر صاحب سن رہے ہیں، میں صرف rest میں ہیں بولا۔ ٹھیک ہے ہوم منسٹر صاحب ہمارے بزرگ ہیں، میں خود اپنے الفاظ واپس لے لیتا ہوں۔ صاحب! یہ اتنا اچھا نہیں ہے۔ ارے بھائی، ہمارے بڑے بھائی کا درجہ ہے۔ اگر وہ مجھ سے کشتی لڑیں گے تو میں کہاں ان سے کشتی لڑ سکتا ہوں؟ وہ پہلوان آدمی ہیں، senior ہیں، Trade Union Leader ہیں، ہوم منسٹر ہیں، ہمارے بڑے بھائی ہیں۔ اور کیا ہوتا؟ وہ واقعی بڑے ہیں۔ میں ان سے گزارش کرتا ہوں کہ آپ اس فیکٹری کو بچائیے۔ آپ senior تھے، میں پرسوں گیا تھا تو لوگ یاد کر رہے تھے کہ نرسمہا ریڈی صاحب ہماری امید تھے، ہمارے لئے یہ فیکٹری کھلواتے بول رہے تھے۔ ان فیکٹریوں کو کھلوائیے صاحب۔

వరంగల్ 62,000 మంది, రంగారెడ్డిలో 42,000 మంది, నిజామాబాద్‌లో 40,000 మంది, నల్గొండలో 86,000 మంది..........

మిస్టర్ ఛైర్మన్ : బడ్జెట్‌పైన క్లారిఫికేషన్ అడగుముంటే, వారి సంఖ్య చదువుకుంటూ పోతే ఎట్లా.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, నేను తమరి ద్వారా వారికి చెప్పేది ఏమిటంటే, నిరుద్యోగులైన గ్రాడ్యుయేట్స్‌కు ప్రభుత్వ ఉద్యోగాలు కాకపోయినా, పోయిన సంవత్సరం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు bankable schemes లో 20 శాతం కూడా ఇంప్లిమెంట్ కాలేదు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలను ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేదు.

(అంతరాయం)

8.71 లక్షల మంది యువకులకు మనం ఉద్యోగాలు ఇవ్వాలని అనుకున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేము కానీ, దానికి సంబంధించి ట్రైనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి శిక్షణ వారికి ఇప్పించవచ్చు. నేను గౌరవ ఆర్థిక మంత్రి గారికి మనవి చేసేది ఏమిటంటే, ఇవ్వాళ విద్యార్థులు ఎన్ఆర్ఐలుగా విదేశాలలో, ముంబాయిలో, మస్కట్‌లో స్థిరపడుతున్నారు. నేను 2007 సంవత్సరంలో ఎన్ఆర్ఐ మినిస్టర్‌గా ఉన్నప్పుడు రూ.3.00 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి, ఇక్కడ ఎన్ఆర్ఐల కొరకు ప్రత్యేకంగా ఒక మంత్రిని ఏర్పాటు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వంలో NAC ద్వారా విద్యార్థులకు ప్రతి జిల్లాలో 3, 4 నెలలపాటు శిక్షణ ఇచ్చేందుకు ట్రైనింగ్ క్యాంపులు ఏర్పాటు చేశాం. నేను విద్యార్థుల కోసం 3 సంవత్సరాల నుంచి ట్రైనింగ్ క్యాంపులు ఏర్పాటు చేయమని అడుగుతున్నాను. మనం అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేము కాబట్టి వారికి ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మౌల్డర్, స్టీల్ మౌల్డర్, గ్లాస్ కట్టర్ వంటి వాటికి ట్రైనింగ్ ఇప్పించండి.

తెలంగాణ ప్రభుత్వం 3 సంవత్సరాల నుంచి ఐటిఐ, పాలిటెక్నిక్ కోర్సులకు శిక్షణ ఇప్పిస్తోంది. వాటికి బదులు, నేను ఇంతకు ముందు చెప్పిన వాటికి ట్రైనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి 3, 4 నెలలపాటు శిక్షణ ఇప్పించినట్లయితే ఆ యువకులు పనులు చేసుకొని బతుకుతారు. విదేశాలకు వెళ్లి నాలుగు రాళ్లు సంపాదించుకొని కుటుంబాన్ని నడిపించుకుంటారు. మన తెలంగాణను బంగారు తెలంగాణ చేసేందుకు తోడ్పడుతారు.

ఈసారి అయినా అప్రాప్రియేషన్ బిల్లులో ప్రవేశపెడితే బాగుంటుంది. గత సంవత్సరంలో కరీంనగర్‌లో ఉన్న యువకులు ఉద్యోగాలు లేక ఎంత ఇబ్బంది పడ్డారో గౌరవ ఆర్థిక మంత్రి గారికి తెలుసు. ఈనాడు కరీంనగర్‌లో NAC సెంటర్‌ను ఏర్పాటు చేసి, ఈ ప్రభుత్వం ట్రైనింగ్ శిక్షణ ఇప్పించడం ద్వారా ఎంతోమంది యువకులు ఉద్యోగాలు సంపాదించారు. నేను చెప్పేది ఏమిటంటే, ప్రభుత్వం అందరికి ఉద్యోగాలు ఇవ్వలేదు కాబట్టి, వారికోసం bankable schemes గాని, training schools గాని ఏర్పాటు చేసి, employment generation కార్యక్రమాలు చేసినట్లయితే బాగుంటుంది. ఇంతకుముందు గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇప్పిస్తామని అన్నారు. ఇవ్వండి సార్......

(అంతరాయం)

అలాగే విద్యా రంగానికి రూ.100 కోట్లు ప్రవేశ పెట్టామని చెప్పారు. ఆ నిధులు అందరికీ అందేలా చూడాలని చెబుతున్నాను. అదే విధంగా పరిశ్రమల విషయంలో చూసినట్లయితే, ముఖ్యంగా నడుస్తున్న నిజాం షుగర్ ఫ్యాక్టరీని బంద్ చేయడం జరిగింది. ఇక కొత్త ఫ్యాక్టరీలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారో......

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, అది బడ్జెట్‌లో ఆమోదం పొందిందని గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి తెలుసు. తెలుగుదేశం హయాంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీని క్లోజ్ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని 10 సంవత్సరాలు పోషించారు. ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ ఫ్యాక్టరీని ఏ రకంగా రైతులకు వినియోగపడేలా చేయాలనే ప్రయత్నం చేస్తోంది.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, నిజాం షుగర్ ఫ్యాక్టరీ టిడిపి హయాంలో క్లోజ్ అయి, కొంచెం ప్రయివేటీకరణ జరిగిందన్నారు. అయ్యా! తమరు తేదీ చూసినట్లయితే 2014 సంవత్సరంలో ఆ ఫ్యాక్టరీని బంద్ చేసిన ఘనత టిఆర్‌యస్ పార్టీదే.

کتنا اس بجٹ میں، فینانس میں آپ ان کو رکھ کر revival کر کے، نئے طریقہ سے ان کو کیسے لانا چاہ رہے ہیں؟ اس کے بارے میں بھی آپ بتائیے۔

آپ ہم کو مکمل جواب دیں گے بول کر میں آپ سے پوری امید کرتا ہوں۔

అధ్యక్షా, ఈ ఫ్యాక్టరీలకోసం బడ్జెట్‌లో ఎంత కేటాయించారు? ఈ ఫ్యాక్టరీలు ఓపెన్ కావాలంటే ప్రభుత్వ పాలసీ ఏమిటి? ఈ బడ్జెట్‌లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ, మెట్‌పల్లి ఫ్యాక్టరీ, మెదక్ ఫ్యాక్టరీ, సిర్‌పూర్ కాగజ్‌నగర్, వరంగల్ అజాం జాహీ మిల్స్‌లను కాపాడేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

خالی حساب پیچھے ہو رہے ہیں۔ اب یہ 149 کروڑ کے حساب میں اگر جا رہا ہے تو علاوہ ان کا جو بھی ادا کرنا ہے، بجٹ میں کوئی امید نظر آ رہی ہے کہ ایک دم ایک لاکھ پچاس ہزار کروڑ کا بجٹ، لیکن ہم کو پورا یقین ہے کہ یہ بجٹ آپ target نہیں کریں گے مگر constitutional obligation ہے کہ یہ بل پاس ہونا ہی چاہئے ورنہ سب کو تنخواہیں نہیں ملے گی، ہم کو کوئی تکلیف نہیں ہے۔ آپ کو کوئی کوتاہی نہیں تھی، اس لئے ہم اس بل کو پاس کرنے کے لئے ہماری طرف سے کوئی اعتراض نہیں ہے مگر individual اور ہماری پارٹی کی طرف سے۔

ఈ బడ్జెట్ వారు అనుకున్న టార్గెట్‌కు పూర్తి కాదని మా నమ్మకం.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డిః అధ్యక్షా, నేనేమి విమర్శలకు పోవడం లేదు. నేను రావడంతోనే వారు అడిగినటువంటి ప్రశ్నకు సూటిగా జవాబు చెప్పడానికి మాట్లాడుతున్నాను తప్ప, వారి మీద పోటీగా ఏమి మాట్లాడదలచుకోలేదు. నేను వచ్చే సమయానికి గౌరవ ఎల్‌ఓపి గారు మాట్లాడుతూ.... రూ.17,000 కోట్లు మాఫీ చేసి ఈ సంవత్సరం లాస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ రూ.4,000 కోట్లు పెట్టుకున్నారు, ఇవి ఏప్రిల్ నెలలో ఇచ్చేస్తారు, అయితే కట్టే సమయంలో బ్యాంకులు వడ్డీ తీసుకోవద్దని చెప్పినప్పటికీ కొన్ని బ్యాంకులు తీసుకున్నాయి, ఆ యొక్క వడ్డీని ప్రభుత్వం భరిస్తుంది కదా అని వారు అడిగారు.

ఈ సంవత్సరం బడ్జెట్‌లో వారు చెప్పిన దానికి వడ్డీ లేని రుణం క్రింద, పావలా వడ్డీ క్రింద 2017-2018 సంవత్సరం ఆమోదించే బడ్జెట్‌లో రూ.343 కోట్లు బడ్జెట్ పెట్టుకున్నాం. ఆ రూ.343 కోట్లు వారు చెప్పిన దానికి చెల్లించడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ ఎల్‌ఓపి గారికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా, ఇందులో బడ్జెట్ తగ్గించారని వారు అన్నారు. తగ్గించలేదు అధ్యక్షా. ఇందులో అవుట్ ఆఫ్ బడ్జెట్ కూడా నాబార్డ్‌లో రూ.1,126 కోట్లు ఉంది. అది ఇందులో చూపలేదు. ఈ రూ.1,126 కోట్లు మైక్రో ఇరిగేషన్ కోసం నాబార్డు నుంచి లోన్ తీసుకుంటున్నాం. అది కలుపుకుంటే గత సంవత్సరం కంటే కూడా అగ్రికల్చర్ బడ్జెట్ రూ.500 కోట్లు, రూ.600 కోట్లు ఎక్కువగానే ఉంది కాని తక్కువగా లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మిగతా విషయాలు మా ఆర్థిక మంత్రి గారు వివరిస్తారు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, గౌరవ మంత్రి శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు కొన్నింటిని బడ్జెట్‌లో పెట్టలేదని అన్నారు. పెట్టలేదని నేను కూడా చెబుతున్నాను. అప్రాప్రియేషన్ బిల్లుల గురించి గౌరవ మంత్రులు చెప్పినట్లయితే, మేము సంతోషపడతాము. పోయిన సంవత్సరానికి ఈ సంవత్సరానికి బడ్జెట్‌లో వన్ పర్సెంట్ తగ్గింది. వారు ఇచ్చిన పుస్తకమే. నేను ప్రింట్ చేసిన పుస్తకం కాదు. అలాగే రెండు సంవత్సరాల నుంచి మూడు లక్షల మంది మహిళా సంఘాలకు పావలా వడ్డీ రాలేదు. ఆ మూడు సంవత్సరాలు, ఈ సంవత్సరం మొత్తం నాలుగు సంవత్సరాలు పావలా వడ్డీ బ్యాంకులకు కట్టి, ఆ సంఘాలను కంటిన్యూ చేస్తారా? చేయరా?

SRI SYED ALTAF HYDER RAZVI (Assembly Constituency) : Thank you Chairman Sir, for giving me the opportunity to speak on Appropriation Bills for the years 2017-2018. Sir, I take this opportunity to speak on the Appropriation Bills relating specially to the Supplementary Estimates for current financial year 2016-2017 and Budget Estimates (BE) for the next financial year 2017-2018. Our Hon'ble Finance Minister has come up with the Supplementary Estimates of Rs.41,235 Crores in the current financial year of 2016-2017. This, I think is the highest ever Supplementary Estimates for our State. Even at the time of undivided Andhra Pradesh, such a huge amount for the Supplementary Estimates was not given. Anyway, if we add the Supplementary Estimates to the Financial Year's Budget Estimates of Rs.1,30,416 Crores, we get a total projected expenditure of Rs.1,71,651 Crores. However, while presenting the Budget for the year

2017-2018, the Hon'ble Finance Minister has come-up with the Revised Estimates of Rs.1,12,191 Crores for the year 2016-2017. If the Supplementary Estimates is added to the Revised Estimates, we get a figure of Rs.1,53,426 Crores for the year 2016-2017.

I would like to know from the Hon'ble Finance Minister through you Sir, as to what is the source for this huge revised Supplementary Estimate is. However, this budget for the next year's Budget the Estimate has been pegged at Rs.1,49,646 Crores. I know the Government cannot spend beyond what is authorized by the Legislature by way of Appropriation Bill. It is also not possible for re-appropriation without the express approval of Legislature. For these reasons, various heads of accounts where the Government has to make additional allocation, Supplementary Estimates are prepared. Even while, there are shortfalls in the budgeted expenditure on some other heads of account, normally, there is not much variation between the Budget Estimates and Revised Estimates. The Supplementary Estimates indicates the modest increase over the Budgeted allocations. However, in 2016-2017, Supplementary Estimates has been massive i.e. Rs.41,129 Crores. Basically when the State Budget is taken into consideration, there are tax revenues and non-tax revenues. Tax revenues basically depend on mainly the Departments where all these estimates which have been prepared are more or less come from Commercial Tax, State Excise, Stamps & Registration and Transport Department.

All these Departments, for the last three years budget, they have missed targets in the year 2014-15, 2015-16 and 2016-17. For instance in the current financial year for 2016-17, the revenue target of Rs.43195 Crores was set for Commercial Tax, but the actual collection was only Rs.31,322 Crores till the end of February, 2017. One month is left and few more Hundred Crores would come, but that will obviously miss the target of Rs.43,115 Crores. Revenue receipts under the State Excise were Rs.3,270 Crores till end of January 2017 as against the annual target of Rs.4,543 Crores. Revenue receipts from Stamps & Registration were Rs.2,936 Crores until end of January 2017 as against the target of Rs.4,292 Crores. Revenue receipts from Transport Department were also far less than the target. The target was Rs.3,000 Crores and Rs.2,455 crores was achieved till the end of February 2017. Similarly the actual non-tax revenues are far below than the targets projected in Budget for successive years including 2016-2017. In this, the main areas where the Hon'ble Finance Minister had projected the figures were from the Central Transport also and the expected revenues from sale of lands. All these things were there adding to the State resources constraints is the huge shortfall in the projected share of central taxes and central grant-in-aid to the State in the successive State's budget. In short, we have been getting far less than what we projected towards central transfer to the State since 2015-2016. Even central grants have been missing targets badly. I request the Hon'ble Minister to explain as to what is being done on this part also.

Similarly, as against the budgeted central transfer Rs.25,223 Crores actual receipt amounted to Rs.21,745 Crores for the year 2015-16 and similarly 2014-15 also this targets were badly projected, as against Rs.31,471 crores of central transfer projected, the actual receipt was Rs.15,000 Crores. Similarly, like I said, there was special package talked about and we were expecting that Rs.3,100 Crores of grants anticipated towards special package and additional central assistance. There are numerous causes for shortfall of revenue both tax and non-tax revenue all tax expenditure. In the last three budgets, tax revenues are not according to the anticipated rate because targets are very ambitious and beyond reach of the Departments concerned. I think, if the targets are more realistic, then probably, they can be achieved. The Government, I think, had set the target of Rs.6,500 crores targets for 2014-15 and Rs.13,500 Crores for 2015-16 from regularization of land, sale of Government lands. The target for the year 2016-2017 was fixed as Rs.10,900 Crores from sale of Government Lands. All these are badly missing targets. I said about lands as against projected figure of actual realization amount from sale of land was only Rs.9 Crores in 2014-15, Rs.583 Crores in

the year 2015-16. The Revised Estimates for the year 2016-17 is Rs.2,000 Crores from sale of Government lands. The actual receipts are far less in 2016-2017 too.

However, our Hon'ble Finance Minister has displayed his optimism by projecting the revenues of Rs.11,800 Crores from Central grants under special package and additional central assistance. This is apparently to compensate the shortfall revenues from sale of land. All these figures, which are given, whether they are tax revenues or non-tax revenues, I think, we are missing targets every where. That is why, in spite of such a huge budget for the State, we are unable to spend.

This apart, there are other few things, which I want to point out for the CAG is report ending March 2016 concerned. Even though it is supposed to reach us after completion of financial year, it was not tabled and not, it is now tabled. There are certain areas which the CAG has highlighted. During the last financial year, the Government issued orders remitting unspent balances in PD Account to revenue Receipt in violation of accounting provisions inflating revenue receipts to an extent of Rs.4,218 Crores. Similarly, the total outstanding liabilities constituted to 21.3% of the GSDP which is within the ceiling limit of 21.55% prescribed in 14th Finance Commission. Similarly, when we go further into this report, during year, receipt expenditure accounted for 80% of the aggregate expenditure, which was in the nature of current consumption, leaving only 20% of the investment in infrastructure and asset creation. This very important area. Only 20% of the amount has been invested into infrastructure and asset creation and this one of the areas, which CAG has pointed out in its report. The maturity profile of the debt indicates that the State has to repay more than 53% of its total debt within next seven years. Even this area also, we need to look into seriously, Sir. Apart from this, there are quite a few other things, which have been pointed out by the CAG, which I do not want to into details of it.

Coming back to formation of 31 Districts which has happened. As I said earlier, since formation of Telangana, District Level Committees have not been constituted. Earlier, there were ten committees for all the ten Districts and they were called DDRC. This needs to be done for all the 31 Districts now. Each District, like earlier, it was called DDRC, but now, District Planning Committees, which needs to be done under In-charge Minister where the local grievances through Parliamentarian and Legislators can be represented. These meetings used to take time and again as and when required. This has to be done.

Now, since the summer has also started, we are experiencing shortage of water supply in several areas. This needs to be looked into. Even though Rs.1,400 Crores has been sanctioned to Water Works Department, I think as per the earlier practice, this years also we need to have summer action plan in place.

4.00
సా.

budgetary allocations نہیں ہیں۔ آپ بتا رہے ہیں کہ extra budgetary provisions بنائے جا رہے ہیں تو میں سمجھتا ہوں کہ اگر آپ جلد سے جلد یہ Two Bedroom Housing کا کام شروع کریں تو بہتر ہوگا۔ آج غریب کافی امید لگائے ہوئے ہیں۔ Quli Qutub Shah Urban Development Authority، یہ حیدرآباد میں تقریباً 65 sq.kms. اور 11 Assembly constituencies کو cover کرتی تھی۔ اس کو almost defunct کر دیا گیا۔ پچھلے سال بھی اس کو صرف چار کروڑ روپے دیے گئے تھے جو کہ تنخواہوں میں چلے جاتے ہیں۔ اگر آپ Quli Qutub Shah Urban Development Authority کو بجٹ دیں گے تو یہ old city کے جو constituencies ہیں جیسے چارمینار، بہادرپورہ، چندرائن گٹہ، گوشہ محل، ملک پیٹ، نامپلی، یہ تمام constituencies جو 11 old city کے ہیں وہاں development کا کام ہو سکتا ہے۔ تو میں آپ کے ذریعہ فینانس منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ Quli Qutub Shah Urban Development Authority کو فنڈس دئے جائیں۔ Welfare کے جو pensions آپ نے آسرا اسکیم کے ذریعہ شروع کئے ہیں 32 lakh persons are being benefitted under the Aasra scheme, but still کافی لوگ اس میں covered نہیں ہوئے ہیں جو deserving لوگ ہیں۔ میں سمجھتا ہوں کہ آپ کو ان کو بھی ایک موقع دینا چاہئے۔ اس کو پھر سے کھول کر جو deserving لوگ ہیں ان کو بھی آسرا پنشن کے تحت شامل کرنا چاہئے۔ اور اس سے ہٹ کر جہاں تک ہمارے اقلیتوں کا سوال ہے، آپ نے بجٹ دیا ہے and this year, I think, I am told that it is encouraging that the budget is being spent a little more than the percentage which was there during the last two years. تو اس بار بتایا جا رہا ہے کہ ہم 700 کروڑ cross کر رہے ہیں تو اس میں آپ سے ایک گزارش یہ ہے کہ آپ نے ٹی ایس پی ایم اسکیم جو شروع کی ہے اس میں آپ کچھ فنڈس زیادہ کریں تو بہتر ہوگا۔ اور Overseas scholarships کے بھی اس میں چند کروڑ اگر آپ دیں گے تو جتنے بچے qualify ہوتے ہیں اس میں سب کو آپ فیس دے سکتے ہیں۔ Apart from that, حج ہاؤز، اردو اکاڈمی اور اقلیتی کمیشن، These three Departments are working headless, اور میں آپ کے ذریعہ فینانس منسٹر صاحب سے گزارش کروں گا کہ اگر آپ محترم سی ایم صاحب کو یہ بتائیں گے کہ یہ تین محکمے جو اقلیتی بہبود کے تحت آتے ہیں، ان تینوں میں آپ کو nominations کرنے ہیں تو اگر یہ جلد سے جلد کریں گے تو بجٹ کا بہتر استعمال بھی ہوگا۔ اور جہاں تک آپ نے بجٹ میں وقف بورڈ کے لئے grant in aid دیا ہے اس میں out of 65 crores, only 16 crores were released, تو اگر آپ وہ بھی کریں گے کیونکہ there are a lot of pending proposals to a tune of about Rs.70 crores, تو اگر آپ اس میں اور پیسے دیں گے تو کام ہو سکتا ہے۔ اس سے ہٹ کر حیدرآباد کے اندر آج heritage بہت neglect ہو رہا ہے، even though Qutub Shahi Tombs are being restored through Agha Khan Foundation,

اور دوسری کئی جگہیں ہیں جہاں پر heritage کئی برسوں سے neglect ہو رہا ہے۔ آج حکومت تلنگانہ آئی ہے، آپ لوگ ہر area میں، ہر جگہ پر کام کر رہے ہیں، welfare کے لئے اتنا بڑا بجٹ آپ نے allocate کیا ہے۔ میں سمجھتا ہوں کہ اگر آپ اب بھی heritage پر کچھ کام نہیں کریں گے اور اس کو restore نہیں کریں گے تو I think we will lose a huge treasure which we have in Hyderabad جہاں پر چارمینار کے اطراف بہت بڑا علاقہ ہے جہاں پر historical monuments ہیں، کافی neglect میں ہیں۔ اس کے لئے اگر آپ ایک خصوصی فنڈ release کریں گے تو بہتر ہوگا۔ موسی ندی کے beautification کے لئے آپ نے تین سو کروڑ دئے ہیں، we are all thankful to you for that. I think that was very badly needed. موسی ندی کا condition بہت برا ہے۔ وہاں پر آج جو pollution ہو رہا ہے، اطراف کے علاقوں میں کئی بیماریاں پھیل رہی ہیں۔ تو آپ اس کے لئے کر رہے ہیں۔ I sincerely hope that Rs.350 crores will be spent on that particular project. جو میٹرو ریل پراجیکٹ چل رہا ہے، وہ پرانے شہر کو ابھی نہیں آیا۔ میں اس سے پہلے بھی کہہ چکا ہوں کہ آپ کو فلک نما تک جانا ہے تو you can start from Falaknuma, coming back towards Nayapul. میٹرو ریل تو اگلے سال دوسری طرف شروع ہونے والی ہے لیکن پرانے شہر میں آپ نے اس کا کام ابھی شروع نہیں کیا ہے۔ اس سے ہٹ کر Charminar Pedestrianization Project کا جو کام ہے، وہ بھی جلد سے جلد ختم کرنا چاہئے۔ اس پراجیکٹ کو شروع ہو کر دس سال سے زیادہ ہو چکے ہیں، تو اس کو بھی آج جتنا جلد ہو سکے، ختم کیجئے۔ بہرحال آپ نے جو overall budget present کیا ہے 1,49,000 کروڑ کا، اس کے لئے میں آپ کو مبارکباد دیتا ہوں، and since this Appropriation Bill is to be passed today, تو میں اپنی پارٹی ایم آئی ایم کی طرف سے آپ کو اس میں fully support کرتا ہوں، and I request you to take all these issues seriously which we have raised. I think when the Hon'ble Finance Minister replies, he will cover all these points. I sincerely hope that, and I thank you very much forgiving me this opportunity. Thank you so much.

శ్రీ ఎన్. రామచంద్రరావు: అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ భారీ బడ్జెట్ అని మాట్లాడుకోవడం జరిగింది. గత సంవత్సరం బడ్జెట్‌తో పోల్చి చూసినప్పుడు కొన్ని శాఖలకు కేటాయింపులు ఎక్కువ, మరికొన్ని శాఖలకు తక్కువగా జరిగాయి. గత సంవత్సరం బడ్జెట్ కంటే ప్రస్తుత సంవత్సర బడ్జెట్ మొత్తాన్ని కొద్దిగా పెంచి, రాబడి, ఖర్చులు చూపించారు. వాటన్నింటిని పరిశీలిస్తే గత సంవత్సర బడ్జెట్‌లో కేటాయించిన నిధులన్నీ కూడా ఖర్చు కాలేదనే విషయం తెలుస్తుంది. విద్య, ఆరోగ్య, వ్యవసాయ రంగాలలో తక్కువగా ఖర్చు పెట్టడం, తక్కువగా నిధులు కేటాయించడం గురించి కొద్దిగా ఆలోచించాలని తెలియజేస్తున్నాను. నేను మొన్న వ్యవసాయ రంగం గురించి మాట్లాడుతున్నప్పుడు కేంద్రప్రభుత్వాన్ని తమరు ఒక మాట అనడం జరిగింది. సరే ఏది ఏమైనప్పటికీ బడ్జెట్‌లో కేటాయించిన నిధులలో వ్యవసాయ రంగానికి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కేటాయించిన నిధులు తక్కువగా ఉన్నాయి. గత సంవత్సరం వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు రూ. 6,759 కోట్లు, ఈ సంవత్సరం రూ.5,433 కోట్లను కేటాయించారు అంటే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బడ్జెట్ నిధులు ఎక్కువగా ఉన్నప్పుడు వ్యవసాయ రంగంలో కేటాయింపులు ఎక్కువగా ఉండాలి కానీ, తగ్గిందన్న విషయం స్పష్టంగా కనపడుతోంది. ఒకవైపు రైతుల సమస్యలు, బాధలు మరొకవైపున వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రమని తెలంగాణ గురించి చెప్పుకుంటున్నాం. తగ్గించిన కేటాయింపులను పెంచవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా విద్యారంగం వెనుకబడి ఉందని పదే పదే చెప్పడం జరిగింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో కళాశాలలు, విశ్వవిద్యాలయాలు తక్కువగా ఉన్నాయి. వాటి గురించి కూడా ఉద్యమాలు చేయడం జరిగింది. అయినప్పటికీ విద్యారంగం నిర్లక్ష్యానికి గురి కాబడింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన నాలుగవ బడ్జెట్‌లో మనం స్పెండ్ చేసేది, expenditure on 'Education' in the State of Telangana compared to other States is on the lower side. మనం 2016-17వ సంవత్సరంలో మొత్తం 8.2 శాతం ఖర్చు పెట్టడం జరిగింది. అదే విధంగా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ 15.1 శాతం, బీహార్ 15.8 శాతం, మధ్యప్రదేశ్ 16.6 శాతం, మహారాష్ట్ర 18.00 శాతం, ఛత్తీస్‌ఘడ్ 19.5 శాతం. ఈ రాష్ట్రాలన్నీ కూడా మన రాష్ట్రం కన్నా పెద్ద రాష్ట్రాలు. వారి ఖర్చు కూడా వారి కరెస్పాండింగ్ బడ్జెట్‌ను చూస్తే మన కన్నా చాలా ఎక్కువగా ఉన్నది. ఈ రోజు విద్యా రంగంలో కూడా గురుకుల పాఠశాలలు/ కళాశాలలను ప్రారంభిస్తున్నాం. we are spending lot of money on Residential Schools & Colleges ఇవన్నీ ప్రారంభించే సమయంలో విద్యారంగం మీద పెట్టే ఖర్చు ఏదైతే ఉందో, ఆ spending limitని తగ్గిస్తే తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎంతవరకు ముందుకుతీసుకుపోగలరో ఆలోచించాలి. గురుకులాల్లో ఉపాధ్యాయుల్ని పర్మనెంట్‌గా అపాయింట్ చేస్తారా? లేదా? విశ్వవిద్యాలయాలలో కూడా ఫ్యాకల్టీకి సంబంధించి 50 శాతం ఖాళీలున్నాయి. టీచింగ్ స్టాఫ్, నాన్-టీచింగ్ స్టాఫ్‌ను భర్తీ చేయడం లేదు. అన్నీ కూడా కాంట్రాక్ట్ బేసిస్ మీదనే విద్యా వ్యవస్థను నడుపుతున్నాము. గురుకుల పాఠశాలల్లో కూడా ముందు కాంట్రాక్ట్ ఉపాధ్యాయులతోనే నడిపిస్తారనే ఒక స్టేట్‌మెంట్‌ను చూడటం

జరిగింది. ఒకవైపు నిరుద్యోగం పెరుగుతున్న సమయంలో సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడినట్లుగా తెలంగాణ ఏర్పడిన తరువాత ఉద్యోగాలు వస్తాయనే ఆశతో విద్యార్థులు ఎదురుచూస్తున్న తరుణంలో, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల్ని కూడా కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకొని నడపటం ఎంత వరకు సమంజసమని, నిరుద్యోగులకు ఎంత వరకు ధైర్యాన్ని ఇవ్వగలుగుతావుని అడుగుతున్నాను.

అదే విధంగా నిన్న ఈ హౌస్‌కు వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయ్యింది. నేను ఫేస్‌బుక్‌లో ఒక కామెంట్ పెట్టాను. *"I have completed Two years"*. దాని మీద 12 కామెంట్లు నన్ను తిట్టుకుంటూ విద్యార్థులు పెట్టారు. ఏం చేస్తున్నారు సార్, మా ఉద్యోగాల గురించి అడుగుతున్నారా, లేదా అని. "What are you doing for Youth?" "Telangana Youth are suffering" అని రకరకాల కామెంట్లు వచ్చాయి. ముఖ్యంగా గ్రాడ్యుయేట్స్ గురించి అడుగుతున్నాను. ఆనాడు తెలంగాణ వస్తే లక్ష ఉద్యోగాలు వస్తాయని అందరూ భావించారు. లక్ష ఉద్యోగాలు ప్రభుత్వమే కల్పించాలా అనే ఒక అభిప్రాయం ఉన్నా కూడా, ఇతర రంగాలలో కూడా ఉద్యోగాలు కల్పించేటటువంటి చర్యలను, ప్రక్రియను కూడా ప్రభుత్వమే ప్రారంభించాలి. No Government can give jobs to all its educated youth, however, opportunities for employment has to be created. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కోసం కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతోంది. చదువుకున్న వారు, చదువురాని వారు కూడా కొద్దిగా నైపుణ్యం సంపాదించుకుంటే ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆ దిశలో కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

(డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రయివేటు రంగంలో ఎన్ని ఉద్యోగాలు కల్పిస్తున్నది? సాఫ్ట్‌వేర్ రంగంలో హైదరాబాదుకు ఒక మంచి పేరు ఉంది. అది గత ఐదు సంవత్సరాల నుండి వస్తున్నది. కానీ టైయర్ టూ సిటీలల్లో ఎన్ని ఉద్యోగాలు వస్తున్నాయి, ఇతర పరిశ్రమలలో ఎన్ని ఉద్యోగాలు వస్తున్నాయి?

**4.20 సా.** ఎన్ని ఉద్యోగాలు అదనంగా వచ్చాయి? కొత్తగా పరిశ్రమలు ఎన్ని వచ్చాయి? తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మైక్రో, స్మాల్ అండ్ మీడియం పరిశ్రమలు ఎన్ని స్థాపించబడినాయి? వాటికి ఇచ్చే ఇన్సెంటివ్‌లు కూడా తగ్గినాయి. ఆ యూనిట్స్ కూడా తగ్గడం జరిగింది. ఈ విధమైన పరిస్థితి బడ్జెట్ కేటాయింపుల ద్వారా, ఉద్యోగ కల్పనకు అవకాశం ఎక్కడైతే ఉందో అక్కడ దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తే, it is a dangerous trend for the future of the State.

అదే విధంగా ఆరోగ్య రంగ విషయానికి వస్తే ఈ రోజు మనం ప్రతి పేపర్లోనూ చూస్తున్నాము. ఈ రోజు కూడా. ఎక్స్‌పైరీ డ్రగ్స్ వాడుతున్నారు. outdated anti-biotics అనేకమైన ఆసుపత్రులలో వాడటం జరుగుతున్నది. అక్కడి సిబ్బంది యొక్క నిర్లక్ష్యం వలన రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇందులో డ్రగ్స్ సప్లై చేసే ఏజెన్సీల హస్తం కూడా ఉందని వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఆసుపత్రుల నిర్వహణ మెరుగుపడవలసిన అవసరం ఉంది. ముప్పై ఒక్క జిల్లాలైనాయి. ప్రతి జిల్లాకు ఒక ఆసుపత్రి అవసరం ఉంది. జిల్లా ఆసుపత్రిలో మంచి డాక్టరు కావాలి. ఈ రోజు డాక్టర్ల కొరత ఉన్నదని ప్రభుత్వమే ఒప్పుకుంటున్నది. కాని అనేకమంది డాక్టర్లు ఈ రోజు ఉద్యోగాల కొరకు ఎదురుచూస్తున్నారు. పి.జి. చేసిన వాళ్లు ఖాళీగా ఉన్నారు. అందరూ ప్రైవేట్ ప్రాక్టీసు పెట్టుకోలేరు. ప్రభుత్వానికి డాక్టర్ల అవసరం ఉంది. ఈ రోజు రూరల్ ఏరియాస్‌లో కూడా వైద్యుల అవసరం ఉంది. ప్రైమరీ హెల్త్ సెంటర్లలో కూడా డాక్టర్ల నియామకం చేపట్టవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం ఉంది. ఈ రోజు రాష్ట్రప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం చేపడుతున్నది. ఈ విషయంలో బడ్జెట్ కేటాయింపులు లేవు. నాన్-బడ్జెటరీ డిపెండెన్సీ కనబడుతున్నది. హైదరాబాద్ నగరంతో సహా, వరంగల్, మహబూబ్‌నగర్ వంటి అనేక అర్బన్ ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం టేకప్ చేయడం జరిగింది. రెండు లక్షల ఇళ్లు కట్టనిదే మేము ఓట్లు అడగము అని చెబుతున్నారు. కాని అన్ని ఇళ్లు మీరు ఏ విధంగా కట్టగలుగుతారు? బడ్జెట్‌లో కేటాయింపులు జరపలేదు. హడ్కో నుంచి లోన్ తీసుకుంటామని చెబుతున్నారు. దాని వలన కూడా రాష్ట్ర ప్రభుత్వం పైన భారం పడే అవకాశం ఉంటుంది. అలాగే నేషనల్ హెల్త్ మిషన్ లేదా "నరేగా" స్పెండింగ్‌గాని ఇలా ఏది తీసుకున్నా కూడా ప్రాధాన్యాలకు తగిన బడ్జెటు కేటాయింపులు, ఖర్చు చేయడంగాని జరగడం లేదు.

అదే విధంగా బిసిల్లో అనేక కులాలను ఐడెంటిఫై చేసి, సంక్షేమ పథకాల క్రింద కోట్లాది రూపాయలు కేటాయించడం జరిగింది. అత్యంత వెనుకబడిన కులాల వారి కొరకు ఒక కార్పొరేషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, రూ.1,000 కోట్లను కేటాయించడం కూడా జరిగింది. వాటికి ఏమైనా గైడ్‌లైన్స్‌ను ఏర్పాటు చేసారా? ఏ విధంగా

దానిని ఖర్చుపెడతారనే విషయం తెలియవలసి ఉంది. అలాగే జిహెచ్ఎంసి బడ్జెట్‌లో స్వచ్ఛ భారత్‌కు ఎంత కేటాయించారు? ఈ రోజు చాలా మటుకు ఆరోగ్య సమస్యలు స్వచ్ఛ భారత్ లేకపోవడం వల్లనే వస్తున్నాయి.

ప్రభుత్వం మంచి పనులు చేస్తే మెచ్చుకుంటాము. అడ్వకేట్స్‌కి వందకోట్ల రూపాయలు సంక్షేమ నిధి ఇచ్చారు. నేను ముఖ్యమంత్రి గారిని అభినందించాను. సి.ఎం.గారు వెంటనే రెస్పాండ్ అయ్యారు. న్యాయశాఖ మంత్రిగారు, లా సెక్రటరీగారు నన్ను కలిసారు. నేను కోరేది ఒక్కటే. మొన్న జిహెచ్ఎంసి జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. బడ్జెట్ అలకేషన్ విషయంలో రోడ్లకుగాని, స్లమ్స్ ఇంప్రూవ్‌మెంట్ విషయంలోగాని, లేకపోతే డబుల్ బెడ్ రూం ఇళ్ల విషయంలోగాని ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారు. వారికి కేటాయించవలసిన డబ్బు తప్పకుండా కేటాయించాలి.

ఇరిగేషన్‌కి సంబంధించి కొన్ని పెండింగ్ ప్రాజెక్టులు ఉన్నాయి. నారాయణ్‌ఖేడ్, కొడంగల్ ప్రాజెక్టుల గురించి గతంలో అనేకసార్లు, అనేకుంది ఉద్యమాలు చేయడం జరిగింది. కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుపెడితే ఆ ప్రాజెక్టులు పూర్తయ్యే అవకాశం ఉంది. అక్కడ వర్షాలు కూడా తక్కువగా కురుస్తాయి. కాబట్టి ఆ ప్రాంతం పట్ల ఇరిగేషన్ విషయమై ఎక్కువ దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది.

ఇకపోతే హైదరాబాద్ నగరం అనేది భారతదేశంలో prestigious city. జిహెచ్ఎంసి ఎన్నికలప్పుడు టిఆర్ఎస్‌పార్టీ అధికారంలో ఉంది కాబట్టి, ప్రజలందరూ వారికి ఓట్లు వేస్తే తమకు పనులు త్వరగా జరుగుతాయని నమ్మారు. 100 సీట్ల దాకా ఇచ్చారు. ఆ నాడు ఇచ్చిన మ్యానిఫెస్టోలో హైదరాబాద్ నగరాన్ని 100 రోజుల్లో డల్లాస్‌గా మారుస్తామని చెప్పారు. కాని వంద రోజులు పూర్తయిపోయినాయి.

(అంతరాయం)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: ఆ విధంగా మేము చెప్పలేదు.

శ్రీ ఎన్. రామచంద్రరావు: ఆ విధంగా చెప్పకపోయినా, వంద రోజుల Action Plan క్రింద ఇవన్నీ చేస్తామని చెప్పారు. కనీసం ఆ Action Plan క్రింద ఏమి చేసారో చెప్పండి? వంద రోజులు పూర్తయిన తరువాత కూడా రోడ్ల పరిస్థితి అదే విధంగా ఉంది. ఇప్పటికి వెయ్యి రోజులు కూడా దాటింది. భారీ వర్షాలు పడి, వరదలు కూడా వచ్చాయి. మరోపక్క ఇంటిపన్నులు పెంచుతామని ప్రజల్ని భయపెడుతున్నారు.

ఇక మెట్రో గురించి చెప్పాలంటే మా ఇంటి పక్కనుంచే రోజూ ట్రయల్ రన్స్ జరుగుతున్నాయి. ఈ రైలు ఎక్కే అవకాశం నాకు ఎప్పుడు వస్తుందా అనినేను రోజూ ఆశపడుతుంటాను. నాగోలు నుండి మెట్టుగూడ వరకు రెండు సంవత్సరాల నుండి రైలు ట్రయల్ రన్స్ తిరుగుతూ ఉన్నది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా): హైదరాబాద్‌లో జరుగుతున్నంత వేగంగా మెట్రో రైలు పనులు దేశంలో ఎక్కడా జరగడం లేదు.

శ్రీ ఎన్. రామచంద్రరావు: అధ్యక్షా, సుధాకర్ రెడ్డిగారు చెప్పినట్లు పనులు స్పీడుగా జరగడం లేదుగాని, మెట్రో రైలు మాత్రం స్పీడుగా ట్రయల్ రన్స్ కొడుతున్నది. అది నేను రోజూ చూస్తున్నాను. అదే స్పీడులో పనులు జరగాలని కోరుకుంటున్నాము. రజ్వీగారు కూడా త్వరగా మెట్రో రైలు పనులు పూర్తి కావాలి, మా ఓల్డ్ సిటీకి మెట్రో రైలు రావాలని కోరుకున్నారు. Yes. హైదరాబాద్‌లో ప్రతి ఒక్కరు కూడా ఇదే కోరుకుంటున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయని ఆశపడుతున్నారు. స్లమ్స్ ఇంప్రూవ్ కావాలి. మనందరం స్వచ్ఛమైన, పరిశుభ్రమైన నగరాన్ని కోరుకుంటున్నాము.

సభలో కొంతమంది సభ్యులు, మంత్రులు మాట్లాడుతూ కేంద్రం నుండి సహాయం అందడం లేదని చెబుతూ, మమ్మల్ని కూడా విమర్శించడం జరిగింది. దానికి నేను ఏమంటున్నానంటే వారి బాధ్యతను కూడా వారు మరచిపోవద్దు. వారు చేయలేని పనికి కేంద్రాన్ని తప్పు పట్టవద్దు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర ప్రదేశ్‌లో రైతులకు ఋణమాఫీ చేసిందని చెప్పారు. కాని అది కేంద్ర ప్రభుత్వం కాదు. ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నటువంటి బిజెపి స్టేట్ యూనిట్ ఆ అంశాన్ని తమ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టారు. నేను ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే రోడ్లు వేసినప్పుడు నితిన్ గడ్కరీగారి గురించి చెప్పారు. సంతోషం. కాని మీకు ఆట రాకపోతే కేంద్రాన్ని నిందించడం కరెక్టు కాదు. Try to learn to take the responsibility. Never shed your responsibility. We are with you. బంగారు తెలంగాణ మనందరం కోరుకుంటున్నాము. అపోజిషన్ అయినప్పటికీ మేము సహకరిస్తామని చెబుతున్నాము. It should not be a promising Government, but it should also be a performing Government. వారు అనేక హామీలు ఇచ్చారు. ఎలక్షన్ ప్రామిస్‌లు, బడ్జెటరీ ప్రామిస్‌లు చాలా రకాలైన ప్రామిస్‌లు చేసారు. దాన్ని మేమెవరం క్రిటిసైజ్ చేయలేదు. కాని దానికి ఇచ్చిన ఎస్టిమేషన్స్, whether that can be fulfilled? I want this Government not to become Government of promises, but it should be Government of performance. అందుకే నేను పదేపదే చెబుతున్నా. మీరు ఇచ్చిన

ఫిగర్స్‌కు, చేసిన కేటాయింపులకు మధ్య సమన్వయం చేసుకుని, నిధులు పూర్తిగా ఖర్చుపెడితే, టార్గెట్స్ ఖచ్చితంగా చేరుకుంటారు. గతంలో మనకు రెండు సంవత్సరాల అనుభవం ఉంది కాబట్టి, మా అనుమానం మేము వ్యక్తం చేస్తున్నాము. ఈ సంవత్సరం నుండి జిఎస్‌టి అమలులోకి వస్తుంది. దాని వలన మనకు రెవెన్యూ ఎలా వస్తుందనేది ఇప్పుడే అంచనా వేయలేము.

జిఎస్‌టి ద్వారా మనకు రెవెన్యూ కలెక్షన్ ఎంత వస్తుంది, నష్టం ఎంత ఉంటుంది, లాభం ఎంత ఉంటుంది అనే విషయాలు కూడా ఆలోచించి చేయవలసి ఉంటుంది. ఏది ప్రస్తావించినా కోర్టులో కేసు పెండింగ్ ఉందని చెబుతున్నారు. ఇక్కడ ఒక విషయం గమనించ వలసి ఉంది. కోర్టుకి వెళ్లే అధికారం అందరికీ ఉంటుంది. అది ప్రూవ్ అవుతుందా, కాదా అన్నది వేరే సంగతి. కాని కోర్టుకి పోయే అధికారం ఎవరికైనా ఉంది. అలా కోర్టుకి పోడాన్ని తప్పు పట్టే అధికారం మాత్రం ప్రభుత్వానికి లేదు. There is always a way out. ఆ తప్పుడు కేసు పెట్టిన వ్యక్తుల మీద గాని, సంస్థల మీదగాని malicious prosecution చేసే అధికారం చట్టంలో ఉంది. నేను ఈ ప్రభుత్వాన్ని కోరేది ఒకటే. కోర్టుకి పోవద్దు, Right to Information Act క్రింద వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చెయ్యొద్దు అనే విధానం కరెక్టు కాదు. తెలంగాణ వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు చెప్పారు ఇక మీదట ధర్నా చౌక్‌లో ధర్నాలు ఉండవని, మాకు అప్పుడు అర్థం కాలేదు. ఇప్పుడు అర్థమయింది ఏమిటంటే ధర్నాచౌక్‌లో ధర్నాలు ఎందుకు ఉండవంటే అసలు ఆ ధర్నా చౌకే ఉండదు కాబట్టి, ధర్నాలు ఉండవు. వాషింగ్టన్‌లో సెషన్ నడుస్తున్నప్పుడే బయట నిరసన ప్రదర్శనలు జరుగుతూ ఉంటాయి. లండన్‌లో Hide Park ఉంది. మనకు ఉన్న Hide Park ఇందిరా పార్కుని కూడా మూసివేస్తే, ప్రభుత్వాన్ని వ్యతిరేకించడానికి మా గొంతు కూడా నొక్కివేస్తుంటే, మేము నిరసన ఎలా తెలుపాలి? దీని పైన ప్రభుత్వం ఆలోచించవలసి ఉంది.

ఇది భారీ బడ్జెట్ అయినప్పటికీ ఇది పాస్ కావలసిందే. ఈ అప్రాప్రియేషన్ బిల్లు రాష్ట్రప్రయోజనాల దృష్ట్యా పాస్ కావలసిన అవసరం ఉంది. నేను చెప్పిన సూచనల గురించి ప్రభుత్వం ఆలోచన పెడితే బాగుంటుందని తెలియజేస్తూ, నాకీ అవకాశమిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, మొదటగా నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ అప్రాప్రియేషన్ బిల్లు శాసన సభలో ఆమోదం పొందిన తరువాత మన హౌస్‌కు కేవలం అనుమతి కొరకే వస్తుందనే విషయం మనం దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం ఉంది. ఈ ద్రవ్య వినిమయ బిల్లు, బడ్జెట్ ప్రజంట్ చేసిన తరువాత, పాస్ చేయడం అనేది ఒక ప్రక్రియ. దాని తరువాత పద్దులపై చర్చించి, ఫైనల్‌గా ఏ శాఖకు ఎంత కేటాయించాలనే విషయం ప్రభుత్వం నిర్ణయించి, అప్రాప్రియేషన్ చేయడం జరుగుతుంది. ఈ అప్రాప్రియేషన్ బిల్లు ఒకవేళ పాస్ కాకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడానికి వీలు ఉండదు. కాబట్టే ఈ బిల్లును ఎప్పుడు కూడా, ఎవరు కూడా ఆపడానికి ప్రయత్నం చేయరు. ఒకవేళ చేసినా అది జరగని పని. ఈ అప్రాప్రియేషన్‌లో సంఖ్యలు మారవు. ఎల్‌ఓపి గారు మాట్లాడుతూ పాత మిత్రుడి కొడుకు పెళ్లికి పోవలసి ఉండి కూడా, పోలేకపోయానని చెప్పారు. అందుకు నేను వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దానితోపాటు వారికి ఒకటి,రెండు చిన్న విషయాలు, వారికి తెలవక కాదు, కాని వారు ఎల్‌ఓపిగా ఉన్నారు. ప్రజలు కూడా వారి నుంచి ఎక్స్‌పెక్ట్ చేస్తారు. ఇక్కడ జరిగిన నిర్ణయాలుగాని, అలొకేషన్స్‌గాని సరిగా లేవు, వాటిని ఇంకో రకంగా చేస్తే బాగుంటుందని వారు చెప్పడం జరిగింది.

ఏ ప్రభుత్వానికైనా కొన్ని flagship programmes ఉంటాయి. అలాగే మన దగ్గర ముఖ్యమంత్రి కెసిఆర్‌గారి నాయకత్వంలో కొన్ని అటువంటి కార్యక్రమాలను టేకప్ చేయడం జరిగింది. వాటిని ఎంత వేగంగా అమలుపరుస్తున్నామో ప్రజలందరికీ తెలుసు. అలాగే అపోజిషన్ సభ్యులకు కూడా తెలుసు. మన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాంలలో ముఖ్యమైనది Welfare measures. ఎవరైనా, ఏ రాష్ట్రమైనా ఇటువంటి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నది అని చెప్పగలరా? అని ఛాలెంజ్ చేస్తున్నాను. మన దేశంలోనే కాదు, ప్రపంచంలో రెండు,మూడు Welfare States ఉన్నాయి. అవి Sweedan and Spain. అక్కడ ప్రభుత్వమే 100% బాధ్యతలు తీసుకుంటుంది. Health, Education, Housing ఇలా కొన్ని ముఖ్యమైన రంగాలలో ప్రభుత్వం పూర్తిగా బాధ్యతను తీసుకుంటుంది. మన ఆసరా వంటి పథకాలు కూడా అక్కడ లేవు. మంచిగా పనులు జరుగుతున్నప్పుడు మనం ప్రశంసించక తప్పదు. అలాగే తాగునీరుగాని, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంగాని లేదా పవర్ సెక్టార్‌లోగాని, ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున ఖర్చు పెట్టడం లేదు.

బడ్జెట్ అనుకున్నప్పుడు కొన్ని ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల్లో కొన్ని శాఖలు ముందుకు పోతుంటే, కొన్ని శాఖలు కొంచెం వెనుకబడి ఉంటాయి. దాన్ని balance చేసే బాధ్యత ఆర్థిక మంత్రిగారు, క్యాబినెట్ మంత్రులు మరియు ముఖ్యమంత్రిగారు వెనుకబడిన

సెక్టార్లను ముందుకు నడిపించే ప్రయత్నం చేస్తారు. కాబట్టి ఆ విషయంలో వాగ్వివాదాలు ఏమీ లేకుండా, ఒకటి, రెండు విషయాలు చెప్పవలసి ఉంటుంది. మన ఎల్‌ఓపిగారు నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి చెప్పారు. కరెక్టే. చాలా బాధపడవలసిన విషయం. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో నిజాం పేరుతో, మనందరికీ గర్వకారణంగా ఉన్నటువంటి సంస్థ. దాని గురించి గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కాని ఇటువంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి. సిర్పూర్ పేపర్ మిల్, ఏ.పి. రేయాన్స్ వంటివి సిక్ అయిన సందర్భంగా, వాటికి అవసరమైన పల్ప్ ఇంపోర్ట్ చేసుకుంటే, ఇంపోర్ట్ డ్యూటీ వేయలేదు. ఫ్రీగా అనుమతించడం వలన సిర్పూర్ పేపర్ మిల్లు చాలా దెబ్బ తిన్నది. అలాగే డంపింగ్ డ్యూటీ వేయకుండా, పూర్తిగా ఇగ్నోర్ చేశారు. అటువంటి చర్యల వలన కొన్ని ముఖ్యమైన పరిశ్రమలు దెబ్బతిన్న మాట వాస్తవం.

4.40 సా.

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఈ అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంగా కొన్ని ముఖ్యమైన అంశాలు తెలుసుకోవలసిన అవసరం ఉంది. అసెంబ్లీలో అప్రాప్రియేషన్ బిల్లు పాసైన తర్వాత, ఇక్కడ కూడా పాస్ చేయించి గవర్నర్‌గారికి పంపడానికి ఆ బిల్లు మన ముందుకు వస్తుంది. దానిపై మనం కూడా చర్చించాలి. చర్చించకుండా ఊరకే పంపడం బాధ్యతారాహిత్యం అవుతుంది కాబట్టి దానిపై చర్చించి, ముందు వచ్చే అప్రాప్రియేషన్ బిల్లులో, బడ్జెటులో, పద్దుల్లో మార్పులు తీసుకొచ్చి, ఫలానా శాఖలకి బడ్జెటు పెంచడం కానీ, తగ్గించడం కానీ చేయవలసిన బాధ్యతను ప్రభుత్వానికి తెలియజేసినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు రజ్వీ గారు మాట్లాడుతూ – ఆసరా పెన్షన్లలో ఇంకా కొంత మంది కవర్ కాలేదన్నారు. 'Aasara' Pension, may be everybody is covered in it, except one sector i.e. 'Single Ladies'. As regards 'Single Ladies' even the Hon'ble Chief Minister has taken a decision to include them under the scheme. (Pointing towards Sri Syed Altaf Hyder Razvi) I do not know which sector has been ignored by the Government. Perhaps, everybody is covered under the 'Aasara' Pension scheme Some rules are created and according to those Rules, they are providing the benefit. Aasara pension is one such benefit which this Government is providing. There is no parallel scheme. Everybody has appreciated and if at all anybody is left over, we request the Hon'ble Finance Minister to include such left over category people. ఎవరైనా కవర్ కాకుండా ఉంటే వాళ్ల విషయాన్ని ఇక్కడే ఉన్న ఆర్థికశాఖా మంత్రి గారి దృష్టికి తీసుకురండి, దయచేసి వాళ్లను కూడా ఇన్‌క్లూడ్ చేయాలని గౌరవ ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను.

నా తరఫున కొన్ని చిన్న చిన్న సూచనలు చేస్తున్నాను, ఇప్పుడు దాన్ని మార్చమని చెప్పడం లేదు. ఎమ్మెల్సీలు మ్యాచింగ్ గ్రాంటు ఇస్తే దానికి నాలుగింతలు జోడించి ఇస్తామని విద్యాశాఖా మంత్రిగారు మాకు చెప్పారు. ఒక్క భూపాల్‌రెడ్డి గారికి మాత్రమే ఆ అదృష్టం దక్కింది. మిగతా సభ్యులం చాలా మంది అడిగాం. యస్‌డియఫ్ క్రింద ఒక కోటి రూపాయలు తెచ్చుకోండి, మిగతాది మేము ఇస్తామన్నారు. మరి మాకు యస్‌డియఫ్ రావడం లేదు. రూ.2కోట్లు మేమే ఇస్తామని ఆఫర్ ఇచ్చాం, అది వీలు లేదన్నారు. ఇటువంటివి ఎందుకు వస్తున్నాయో వారితో చర్చించండి. ఎందుకంటే విద్యాశాఖలో చాలా లోపాలున్నాయి, ఎన్నో అవసరాలు తీర్చబడకుండా చాలా కాలం నుంచి ఉన్నాయి. వాటిని తీర్చడానికి కనీసం ఇలాగైనా ఉపయోగపడుతుందని అనుకున్నాం. వాళ్లే ముందు ఆఫర్ చేశారు, మేము అడిగిన తర్వాత మళ్లీ ఇలా చెబుతున్నారు. తర్వాత ఏమైందో మాకు తెలియదు. ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకొస్తున్నాం.

ఇంకొక విషయం మిత్రులు మాట్లాడుతూ సభ దృష్టికి తీసుకొచ్చారు. బడ్జెట్ ఒకటి రూపొందిస్తున్నారు, ఖర్చు తక్కువ అవుతోందన్నారు. బడ్జెట్లో చాలా రెవెన్యూ రిసీట్స్ స్పెక్యులేటివ్ ఉంటాయి. If the speculations do not realise, it is bound to go short. ఎందులో సరైన రిసీట్స్ రావడం లేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వస్తుంది. ప్రభుత్వం దాని మీద ప్రత్యేకమైన చర్యలు తీసుకొని, అది రిపీట్ కాకుండా చూస్తారని ప్రత్యేకంగా ఆశిస్తూ, ఈ అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడిన గౌరవ సభ్యులు షబ్బీర్ అలీ గారు, రజ్వీ గారు, రామచంద్రరావు గారు, యాదవరెడ్డి గారు అనేక సూచనలు, సలహాలు చేశారు. కొన్ని సందేహాలు కూడా వారు వెలిబుచ్చారు. బడ్జెట్‌పై సమాధానం చెబుతున్న సందర్భంలోనే, ఈరోజు షబ్బీర్ అలీగారు ఏవైతే లేవనెత్తారో వాటికి సమాధానం చెప్పడమైంది. పదే పదే గత మూడు బడ్జెట్ల సందర్భంగా.. ఆర్.ఇ.(రివైజ్డ్ ఎస్టిమేట్స్)కి, బి.ఇ.(బడ్జెట్ ఎస్టిమేట్స్) కి చాలా వ్యత్యాసం ఉంది, వాస్తవానికి వచ్చే